ChimataMusic.com

# చిత్రం ఆయ్ భళారే విచిత్రం..

**చిత్రం: దానవీరశూరకర్ణ (1977)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: C నారాయణరెడ్డి**

**సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు**

---

**పల్లవి:**

చిత్రం.. ఆయ్.. భళారే విచిత్రం

చిత్రం.. అయ్యారే విచిత్రం..

ఈ రాచనగరుకు రారాజును రప్పించుటే విచిత్రం..

పిలువకనే ప్రియవిభుడే విచ్చేయుటే విచిత్రం..

చిత్రం.. అయ్యారే విచిత్రం..

చిత్రం.. ఆయ్.. భళారే విచిత్రం

**చరణం 1:**

రాచరికపు జిత్తులతో.. రణతంత్రపుటెత్తులతో.. ఓ ఓ.. ఒహొ౦హొ౦

రాచరికపు జిత్తులతో.. రణతంత్రపుటెత్తులతో

సతమతమౌ మా మదిలో.. మదనుడు సందడి సేయుట..

చిత్రం.. ఆయ్.. భళారే విచిత్రం..

ఎంతటి మహారాజైనా... ఆ ఆ ఆ
ఎంతటి మహారాజైనా ఎపుడో ఏకాంతంలో..
ఎంతో కొంత తన కాంతను స్మరించుటే సృష్టిలోని చిత్రం!

ఆయ్.. భళారే విచిత్రం..
అయ్యారే విచిత్రం..

## చరణం 2:

బింబాధర మధురిమలు.. బిగికౌగిలి ఘుమఘుమలు.. ఆ ఆ ఆ..
బింబాధర మధురిమలు.. బిగికౌగిలి ఘుమఘుమలు..
ఇన్నాళ్ళుగ మాయురే.. మేమెరుగక పోవుటే చిత్రం..
ఆయ్ భళారే విచిత్రం..

ఆ హ ఆ ఆ..
వలపెరుగనివాడననీ..
వలపెరుగనివాడననీ.. పలికిన ఈ రసికమణి..
తొలిసారే ఇన్ని కళలు కురిపించుట..
అవ్వ.. నమ్మలేని చిత్రం..
అయ్యారే విచిత్రం..

ఆయ్ భళారే విచిత్రం..
అయ్యారే విచిత్రం..
అయ్యారే విచిత్రం..
అయ్యారే విచిత్రం..
అయ్యారే విచిత్రం..